గురు దక్షిణామూర్తికి ప్రత్యేకాభిషేకాలు

శ్రీకాళహస్తి,మే 30 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి గురువారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ప్రతి గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడపకు ఎదురుగా వెలసిన గురుదక్షిణామూర్తికి విశేష పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. వేలాది మంది భక్తులు హాజరయ్యారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



అలవోకగా అంతరిక్షంలోకి అగ్నిబాణ్

ఐదోసారి ప్రయత్నం విజయవంతం

- ప్రైవేటు వారికి ఇస్రో మరింత ప్రోత్సాహం

శ్రీహరికోట (తడ), మే 30 ప్రభాతవార్త

శ్రీహరికోట నుంచి అగ్నిబాణ్ ప్రయోగం ఎట్టకేలకు విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రయోగం నాలుగు వాయిదాల తర్వాత అయిదోసారి అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ప్రతిసారి ఆఖరు క్షణాల్లో అగ్నిబాణ్ ప్రయోగం నిలిచిపోయేది. ఇటు ఇస్రో, అటు అగ్నికుల్ వారు కూడా నిరాశ చెందేవారు. దేశంలోనే తొలి ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచి రాకెట్ ప్రయోగం కావడంతో దేశ వ్యాప్తంగా ప్రచారం జరిగేది. దూరదర్శన్ వారు కొన్ని గంటల పాటు దీనికి లైవ్ కోసం కేటాయించే వారు. దేశ వ్యాప్తంగా మీడియా సంస్థలు కూడా ఆసక్తిని ప్రదర్శించేవి. ముఖ్యంగా తమిళనాడు మీడియా వారి ప్రాంతంలోని ప్రైవేటు సంస్థ కావడంతో అత్యుత్సాహం ప్రదర్శించడం, చివరికి నిరాశ చెందడం పదేపదే జరిగాయి. మొన్నటికి మొన్న కూడా ఈ రాకెట్‌ను ప్రయోగించతలపెట్టి కేవలం 129 సెకన్ల వ్యవధిలో నిలిపేశారు. అగ్నిబాణ్ ప్రయోగం ఎప్పుడు ఉంటుందా అన్న సందేహాల మధ్య గురువారం ఉదయం 7.15 గంటలకు ఈ రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. శ్రీహరికోటలోని ఒక దూరపు ప్రాంతంలో సముద్ర తీరం ఒడ్డున నిర్మించిన అగ్నికుల్ లాంచ్ ప్యాడ్ ఎఎల్‌పి-1 నుంచి అగ్నిబాణ్‌ను ప్రయోగించారు. ఇది మినీ రాకెట్టే అయినా ఎన్నో ప్రత్యేకతలు కలిగి ఉండటమే విశేషం. తొలి ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచి రాకెట్‌ను ప్రయోగించడం, దేశంలోనే తొలి సెమీ క్రయోజనిక్ ఇంజన్‌తో నిర్మించిన రాకెట్ కావడం మాత్రమే

కాకుండా ప్రపంచంలోనే సింగిల్ పీస్ త్రీడీ ప్రింటెడ్ ఇంజన్‌తో తయారు చేశారు. అగ్నికుల్‌కు ఇటువంటి తరహా రాకెట్లపై పేటెంట్ హక్కు కూడా ఉంది. రాకెట్ కేవలం కొన్ని సెకన్ల పాటే అంతరిక్షంలోకి ఎగిరి నిర్దేశించిన మార్గంలో పయనించి సముద్రంలో కూలినప్పటికీ ఆ దృశ్యాలను ఉదయం పూట షార్‌తో పాటు సమీప గ్రామాల పల్లె ప్రజలు కొందరు వీక్షించారు. అనుకోకుండా ఆకాశం వైపు తలెత్తి చూసిన వారికి ఈ రాకెట్ పయనం కనిపించింది. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు ఇస్రో, అగ్నికుల్ వారు కూడా రాకెట్ ప్రయోగాన్ని నిర్వహించినట్లు ఎక్స్‌లో ప్రకటించారు. ఈ ప్రయోగాన్ని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు ఇన్‌స్పేస్ ఛైర్మన్ పవన్ గోయంక తదితరులు ఆన్‌లైన్ ద్వారా వీక్షించారు. శ్రీహరికోటలో తమిళనాడుకు చెందిన అగ్నికుల్ కాస్మోస్ సంస్థ ప్రతినిధులు శ్రీనాథ్ రవిచంద్రన్, మొయిన్, సత్య చక్రవర్తి, ప్రాజెక్టు డైరెక్టర్ ఉమామహేశ్వరి, షార్ డైరెక్టర్ ఆర్కుగం రాజరాజన్, పలువురు డిప్యూటీ డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు వీక్షించారు. ఎటువంటి హడావుడి ఆర్భాటం లేకుండా ఈ రాకెట్ ప్రయోగం విజయవంతంగా ముగించారు. అయితే ప్రయోగం చిన్నదే అయినప్పటికీ దీనివల్ల భవిష్యత్ ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. అగ్నిబాణ్ ప్రయోగం అలవోకగా అంతరిక్షంలోకి దూసుకెళ్లిన తర్వాత ఈ రాకెట్ విశేషాలను కొంతమేరకు శాస్త్రవేత్తలు ప్రకటించారు. తొలిసారి ఈథర్‌నెట్ ఆధారంగా పనిచేసే ఏవియామిక్స్ వ్యవస్థను ఇందులో వాడారు. పూర్తి దేశీయంగా అభివృద్ధి చేసిన ఆటోపైలెట్ కంట్రోల్ సిస్టంను ఉపయోగించారు. ఒకవేళ ప్రయోగం అదుపుతప్పితే తక్షణమే దాన్ని ధ్వంసం చేసేలా ఇస్రో అభివృద్ధి చేసిన ఫ్లైట్ టెర్మినేషన్ వ్యవస్థను కూడా ఈ రాకెట్‌లో అమర్చారు. ఇటువంటి పరిశోధనలు కొన్ని అనుమానాల నేపథ్యంలోనే అనుకున్నప్పుడు రాకెట్‌ను ప్రయోగించ´లేదన్నది ఒక వాదనగా ఉంది. అన్ని జాగ్రత్తలు తీసుకొని ఇంత కాలానికి ఈ ప్రైవేటు వారి రాకెట్ నింగికి దూసుకెళ్లడం పట్ల ఇస్రో శాస్త్రవేత్తల్లో కూడా తమవంతు పాత్రపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు
పకడ్బందీ ఏర్పాట్లు

- పటిష్టంగా బ్యారికేడింగ్ వ్యవస్థ
- త్వరితంగా పెండింగ్ పనులు పూర్తికి చర్యలు
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్

ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సగిలి షన్మోహన్.

చిత్తూరు, మే 30 ప్రభాతవార్త:

జూన్ 4న జరుగనున్న సార్వత్రిక ఎన్నికలు-2024 ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టడానికి ఏర్పాట్లను త్వరితంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ ఆదేశించారు. చిత్తూరు ఎస్వీసెట్ ఇంజనీరింగ్ కళాశాల ఓట్ల లెక్కింపు కేంద్రంలో జూన్ 4వ తేదీ జరిగే ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను గురువారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ ఆర్ఓ పి.శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కౌంటింగ్ కేంద్రంలో బ్యారికేడింగ్, ఫుడ్‌కోర్టు, తాగునీరు ఏర్పాటు, శానిటేషన్, పార్కింగ్, మీడియా సెంటర్, సిసి కెమెరాల ఏర్పాటు, సూచిక బోర్డుల ఏర్పాటు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో టేబుళ్ళ ఏర్పాట్లు, కంప్యూటర్ల ఏర్పాట్లు, ఏజెంట్లకు అవసరమైన సిట్టింగ్ ఏర్పాట్లు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కేంద్రంలో భద్రతా ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలన్నారు. పూర్తి నిఘా నీడలో ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ఓట్ల లెక్కింపుకు కేటాయించబడ్డ సిబ్బంది వారికి కేటాయించిచబడిన కౌంటింగ్ హాలుకు సులభంగా చేరుకోవడానికి సూచిక బోర్డులు ఏర్పాలు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, తాగునీరుకి అనుమతి లేదని, కౌంటింగ్ కేంద్రం వెలుపల మంచినీటిని ఏర్పాటు చేయాలని, సెల్‌ఫోన్లు డిపాజిట్ చేయడానికి కౌంటర్లు ఏర్పాటు చేయాలని అదికారులను ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా ఆర్ఓలు ముందస్తుగా వారి నియోజకవర్గాల్లో ఏర్పాట్లను పరిశీలించుకుని ఎక్కడా లోటుపాట్లు లేకుండా అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మీడియా సెంటర్‌లో ఎల్ఇడి స్క్రీన్, టివీలు, కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సగిలి షన్మోహన్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులులు చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే ఇవిఎంలు, పోస్టల్ బ్యాలెట్‌లను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఇ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఇ ఉమామహేశ్వర్‌రెడ్డి, పూతలపట్టు అసెంబ్లీ ననియోజకవర్గ ఆర్ఓ, చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే చర్యలు తప్పవు

-ప్రశాంత ఓట్లలెక్కింపుకు యంత్రాంగం పూర్తి భద్రతా ఏర్పాట్లు

తిరుపతి,మే 30ప్రభాతవార్త:

తిరుపతి జిల్లాలో ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగే జూన్ 4వతేదీ ఎక్కడైనా, ఎలాంటి అల్లర్లు, ఘర్షణలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రశాంత ఓట్ల లెక్కింపుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు, కార్యకర్తలు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కౌంటింగ్ ప్రక్రియకు ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరికలు జారీచేశారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొని శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు సిద్ధమయ్యారు. ఇప్పటికే బందోబస్తు పోలీసులతోబాటు అదనంగా ఒక్కో పికెట్‌లో 250మంది అదనపు పోలీసులు సిద్ధంగా ఉంటారు. ఓట్ల లెక్కింపు జరిగే రెండు కిలోమీటర్ల పరిధిలో నో ఫ్లయింగ్‌జోన్‌గా ప్రకటించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు.

నేటి ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్న అమిత్

-తిరుపతి,తిరుమలలో సాదర స్వాగతం

తిరుమల/తిరుపతి, మే 30ప్రభాతవార్తప్రతినిధి:

ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్న కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షాకు సాదర స్వాగతం లభించింది. పద్మావతి అతిథిగృహం ప్రాంతంలోని వకుళమాత విశ్రాంతి గృహం వద్ద ఆయనకు టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఈఓ పి.హరీంధ్రనాథ్, అధికారులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడ బసచేస్తున్న హోమ్‌మంత్రి కుటుంబసభ్యులు శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకోనున్నారు.

తిరుపతిలో సాదర స్వాగతం:

కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షా గురువారం సాయంత్రం తిరుపతికి చేరుకోవడంతో బిజెపి నాయకులు సాదర స్వాగతం పలికి దుశ్శాలువతో సన్మానించారు. విమానాశ్రయంలో బిజెపి చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జి రాటకొండ విశ్వనాథ్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప,బిజెపి సీనియర్ నాయకులు శాంతారెడ్డి, సామంచి శ్రీనివాస్, వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

వైదిక కమిటీనా..
వేధింపుల కమిటీనా?

ఆలయ వ్యవహారాల్లో మితిమీరిన జోక్యం
ఇబ్బందులకు గురవుతున్న అర్చకులు, వేదపండితులు

కాణిపాకం, మే 30 ప్రభాతవార్త:

సత్య ప్రమాణాల దేవుడికి ఆగమ శాస్త్ర ప్రకారం జరగాల్సిన నిత్య కైంకర్యాలు, పూజాధి కార్యక్రమాలను నిత్యం పర్యవేక్షిస్తూ తగిన సూచనలు సలహాలు ఇచ్చేందుకు ఏర్పాటైన ఆలయ వైదిక కమిటీ ఆలయ వ్యవహారాల్లో మితిమీరిన జోక్యం,వారి వ్యవహారశైలితో దేవస్థానంలో పనిచేసే అర్చకులు, వేదపండితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాణిపాకంలో శివ, వైష్ణవాలయాలు వున్నాయి. దీనితో ప్రధాన ఆలయంతో పాటు మణికంఠేశ్వరాలయంలో శైవాగమ శాస్త్రప్రకారం, శ్రీవరదరాజ స్వామి ఆలయం, శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం నిత్య కైంకర్యాలు, పూజాధి కార్యక్రమాలు జరుగుతుంటాయి. వీటిని పర్యవేక్షించి తగు సూచనలు సలహాలను ఇచ్చేందుకు వీలుగా గత రెండు ఏళ్ళ క్రితం దేవస్థానంలోని ఇద్దరు వేదపండితులు, ముగ్గురు అర్చకులతో కలిపి ఆలయ అధికారులు కమీషనర్ అనుమతి లేకుండానే వైదికకమిటీని ఏర్పాటు చేశారు. ఈకమిటీ దేవస్థానం పరిధిలోని శైవ, వైష్ణవాలయాల్లో స్వామివారికి జరిగే నిత్య కైంకర్యాలు, పూజలను పర్యవేక్షిస్తూ తగు జూచనలు సలహాలను ఇవ్వాల్సి వుంది.అలాగే దేవస్థానంలో ఏదైనా సేవలను ప్రవేశపెట్టాలన్నా, ప్రత్యేకపూజలు, హోమాలు వంటి నిర్వహించాలన్నా, దేవస్థానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయాలన్నా అందుకు తగిన మహూర్తాలను నిర్ణయించడం,వాటిని శాస్త్ర ప్రకారం నిర్వహించే విధంగా పర్యవేక్షించడం చేయాల్సివుంది. అయితే ప్రస్తుత వైదికకమిటీ తమ విధి విధానాలను పక్కనపెట్టి ఆలయ వ్యవహారాల్లో అర్చకుల విధి నిర్వహణలో మితిమీరిన జోక్యం చేసుకుంటూ దేవస్థానంలోని అర్చకులు, వేదపండితుల మనోభావాలను దెబ్బతీస్తూ పలు ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. రాష్ట్రంలోని ఏ ఆలయాల్లో లేని విధంగా కాణిపాకం ఆలయంలోని వైదిక కమిటీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అర్చకులు, వేదపపండితులను వేధింపులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. దేవస్థానంలో పనిచేసే అర్చకులు, వేదపండితులకు ప్రభుత్వం కల్పించిన వివిధ రకాల సెలవులను వాడుకునే హక్కువుంది. అలాగే పాలనా వ్యవహారాలు సాఫిగా సాగేవిధంగా చేపట్టే చర్యల్లో భాగంగా అర్చకులు, వేదపండితులకు విధులు కేటాయించే అధికారం ఆలయ అధికారులకు మాత్రం వుంటుంది. అయితే ఆలయంలో పనిచేసే అర్చకులు, వేదపండితులు సెలవు పెట్టాలన్నా వారిస్థానంలో ఎవరు విధులు నిర్వహిస్తారో వారి నుండి అనుమతిని తెలియజేస్తూ సంతకాలు తీసుకురావాలని వైదికకమిటి వేధింపులకు గురిచేస్తూ తమకు ప్రభుత్వం కల్పించిన సెలవులను వాడుకోనీయకుండా వైదికకమిటీ అడ్డుపడుతోందని ఆరోపణలున్నారు.అలాగే దేవస్థానంలో పనిచేసే అర్చకులు, వేదపండితుల అంతర్గత బదిలీల్లో కూడా పూర్తి అధికారం తమదే అన్నట్లు వైదిక కమిటీ అయిన వారికి ఆకుల్లో కానివారికి కంచాల్లో అన్నట్లు కక్ష్యపూరిత దోరణితో వ్యవహరిస్తూ అంతర్గత బదిలీలు చేయడానికి ఆలయ అధికారులుకు సిపార్సు చేస్తున్నారనే విమర్శలున్నాయి. అలాగే గత కొంత కాలంగా ఆలయంలో శాస్త్రప్రకారం స్వామివారికి నిత్య కైంకర్యాలు జరగడం లేదని, శాస్త్ర నిబంధనలు విరుద్దంగా పూజలు నిర్వహించాలని కమిటీనే అర్చకులకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ఉభయదారులు ఆరోపిస్తున్నారు. ప్రధాన ఆలయంలో తెల్లవారుజమున జరిగే సుప్రభాత సేవ సందర్భంగా హారతికి ముందు స్వామివారికి వెన్‌పొంగల్ నేవేధ్యంగా సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే గత వారం రోజులుగా నైవేధ్యంగా అరటి పండును పెట్టి హారతి ఇవ్వాలని అర్చకులను వైదిక కమిటీ సభ్యులు ఆదేశించడంతో గత్యంతరం లేక అర్చకులు సంప్రదాయానికి విరుద్దంగా కమిటీ ఆదేశాలను తూచా పాటిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఎంతో కాలం నుండి స్వామివారి మధ్యాహ్నం 11 గంటల అభిషేకం సందర్భంగా కదంబంను నేవేద్యంగా సమర్పిస్తున్నారు. అయితే గత కొంతకాలంగా కమిటీ ఆదేశాల మేరకు కదంబం బదులుగా దద్దోజనంను నైవేద్యంగా సమర్పిస్తున్నారు.ఈవిధంగా పూజల్లోనూ తమ ఇష్టం వచ్చినట్లు మార్పులు చేస్తూ ఎంతోకాలంగా వున్న సంప్రదాయాలకు తిలోదకాలు ఇస్తున్నారనే ఆరోపణలునా ్నయి. వీటిని ప్రశ్నించేవారిని, తమకు ఎదురు తిరిగే వారి పట్ల కక్ష్యపూరిత దోరణిలో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

చిత్తూరు జిల్లాలో ఆ మూడు నియోజకవర్గాలే
హాట్ టాఫిక్

జాతకాలు తేల్చుకోనున్న చంద్రబాబు.. పెద్దిరెడ్డి.. రోజా !!

కుప్పం, మే 30 ప్రభాతవార్త

చారిత్రకమైన చిత్తూరు జిల్లాలో ఉన్న మూడు నియోజకవర్గాల ఫలితాలపై అటు రాజకీయ పార్టీలు, ఇటు జనం కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అవి కుప్పం, పుంగనూరు, నగరి నియోజకవర్గాలు. చిరకాల రాజకీయ ప్రత్యర్థులు అయిన తెదేపా అధినేత చంద్రబాబునాయుడు కుప్పం నుంచి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నుంచి పోటీ చేశారు. ఇక నగరి నుంచి వైఎస్సార్సీ ఫైర్‌బ్రాండ్, మంత్రి ఆర్కే రోజా పోటీ చేశారు. ఈ మూడు నియోజకవర్గాల ఫలితాలపై ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. రాష్ట్రంలోనే ప్రత్యేకత సాధించుకున్న కుప్పం నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అసెంబ్లీ బరిలో దిగారు. ఈయన ఇక్కడ నుంచి పోటీ చేయడం ఎనిమిదోసారి. ఏడుసార్లు వరుసగా విజయాలు సాధించి ముఖ్యమంత్రి,ప్రతిపక్షనేతగా పనిచేశారు. ఇక్కడ వైఎస్సార్సీ నుంచి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సన్నిహితుడైన ఎమ్మెల్సీ కృష్ణరాఘవ జయేంద్ర భరత్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోత్సాహంతో తొలిసారి పోటీ చేశారు. కుప్పంలో జరిగిన ఎన్నికల సరళిని పరిశీలిస్తే నియోజకవర్గంలో మొత్తం 2,25,775మంది ఓటర్లు ఉండగా 2,02920మంది ఓటర్లు రాష్ట్రంలోనే అత్యధికంగా మూడో స్థానంలో నిలిచేలా 89.88శాతం మేర తమ ఓటు హక్కును వినియోగించుకోవడం విశేష ం. గత 2019 ఎన్నికల కంటే కుప్పంలో ఐదుశాతం ఓట్లు అధికంగా పోలవడం విశేష ం. కాగా ఈసారి కుప్పంలో లక్ష ఓట్ల మెజార్టీ సాధనే లక్ష్యంగా చంద్రబాబు ఎన్నికల బరిలో దిగారు. అయితే వైఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ

పథకాలతో కుప్పంలో ఈసారి తాము గెలవడం ఖాయమని ఎమ్మెల్సీ భరత్, వైఎస్సార్సీ శ్రేణులు పేర్కొంటున్నారు. కాగా కుప్పంలో గతంలో ఎన్నడూలేని విధంగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చంద్రబాబు తరపున నామినేషన్ దాఖలుకు రావడం, రెండు రోజుల పాటు 19 గ్రామాల్లో రోడ్‌షోలు నిర్వహించి చంద్రబాబు తరపున ప్రచారం చేపట్టడం విశేష ం. మరో పక్క ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఏడాది కాలంగా కుప్పం పార్టీ పగ్గాలు చేతపట్టి చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజార్టీ సాధన బాధ్యతలు తన భుజాలపై వేసుకున్నారు. మరో పక్క ఎమ్మెల్సీ భరత్ ఆయన సతీమణి దుర్గపద్మినిలు నియోజకవర్గంలో విస్తృత ప్రచారాలు చేపట్టారు. రాష్ట్రంలోనే కుప్పం అసెంబ్లీ సెగ్మెంట్ హాట్ టాఫిక్ నియోజకవర్గాల్లో ఒకటైంది. కుప్పంలో చంద్రబాబు నాయుడు మెజార్టీపై సైతం రాష్ట్రంలోని పలుచోట్ల భారీగా బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు సమాచారం. కాగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నియోజకవర్గంనుంచి అసెంబ్లీ స్థానం పోటీ చేశారు. పుంగనూరు ఎన్నికలు ఈసారి మంత్రి పెద్దిరెడ్డికి ప్రతిష్టాత్మకంగానే మారాయి. ఇక్కడ తెలుగుదేశం పార్టీ తరపున చల్లా రామచంద్రారెడ్డి (చల్లాబాబు) పోటీ చేయగా భారతీయ చైతన్య యువజన పార్టీ తరపున బోడె రామచంద్రయాదవ్ పోటీ చేశారు. పుంగనూరు నియోజకవర్గంలో ఎన్నికలకు ముందు చోటు చేసుకున్న పరిణామాలు, కేసుల నేపథ్యంలో ఈ నియోజకవర్గం సైతం హాట్ టాఫిక్‌గా మారింది. అయితే పుంగనూరుపై మరోమారు తన పట్టునిరూపించి ఆధిపత్యం సాధిస్తానని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. సూపర్ సిక్స్ పథకాలు తనను ఒడ్డుకు చేర్చుతాయని చల్లాబాబు పేర్కొంటున్నారు. పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి మెజార్టీపై సైతం బెట్టింగ్‌లు సాగుతున్నట్లు సమాచారం. పుంగనూరు నియోజకవర్గంలో మొత్తం 2,38,868మంది ఓటర్లకు గాను 2,06916 మంది తమ ఓటు హక్కును 86.62శాతం మేర వినియోగించుకున్నారు.ఇక నగరి నియోజకవర్గానికి వస్తే ఇక్కడ నుంచి మంత్రి రోజా వైఎస్సార్సీ తరపున బరిలో ఉండగా తెలుగుదేశం పార్టీ తరపున మాజీ మంత్రి దివంగత గాలి ముద్దుకృష్ణమనాయుడు తనయుడు గాలి భాను ప్రకాష్ పోటీ చేస్తున్న విషయం విదితమే. టికెట్ వస్తుందా రాదా అనే మీమాంసల మధ్య సిఎం జగన్ ఆశీస్సులతో మంత్రి రోజా టికెట్ దక్కించుకోవడం గమనార్హం. మరో పక్క గాలి భానుప్రకాష్ అభ్యర్థిత్వాన్ని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ముందుగానే ఖరారు చేశారు. కాగా నగరిలో మంత్రి రోజాకు సొంతపార్టీనుంచే అసంతృప్తి కుంపటి తగిలినా సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలే తనను గట్టెక్కిస్తాయనే విశ్వాసంతో రోజా ఆశతో ఉన్నారు. అయితే ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు, సూపర్ సిక్స్ పథకాలు తనను గెలిపిస్తాయని గాలి భాను ప్రకాష్ భావిస్తున్నారు. నగరి నియోజకవర్గంలో మొత్తం 2,02574మంది ఓటర్లకు గాను 1,76,399మంది ఓటర్లు తమ ఓటు హక్కును 87.08శాతం మేర వినియోగించుకున్నారు. ఏది ఏమైనా చిత్తూరు జిల్లా నుంచి అటు తెదేపా అధినేత చంద్రబాబునాయుడు, ఇటు మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్కే రోజాలు తమ జాతకాలు పరీక్షించుకోవడం విశేషం.

సజావు ఓట్ల లెక్కింపే లక్ష్యం

- పాలసముద్రం దళితవాడలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్
- పత్రాలు లేని 7 బైక్‌లు, ఒక ఆటో స్వాధీనం

పాలసముద్రం, మే 30 ప్రభాతవార్త:
ఓట్ల లెక్కింపు సందర్భంగా పల్లె ప్రాంతాల్లో ఎక్కడా ఘర్షణలు జరుగకుండా చేయడానికి ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు శాఖ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం విస్తృతంగా నిర్వహిస్తోందని ఇన్స్‌పెక్టర్ సత్తిబాబు అన్నారు. కార్వేటినగరం సర్కిల్ పరిధిలోని పోలీసులు గురువారం తెల్లవారుజాము పాలసముద్రం దళితవాడలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించి ప్రతి ఇంటిని సోదా చేశారు. ఈ సోదాల్లో పోలీసులు పత్రాలు లేని ఏడు బైక్‌లు, ఒక ఆటోని సీజ్ చేసి స్టేషన్‌కు తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ సత్తిబాబు మాట్లాడుతూ ప్రజల భద్రతకు సంబంధించి పోలీసులు ఎక్కడా రాజీ పడేది లేదన్నారు. గ్రామానికి ఎవరైనా కొత్త వ్యక్తులు, నేరస్తులు ఎవరైనా వస్తే సత్వరం పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సత్తిబాబు, పాలసముద్రం ఎస్ఐ భారతి, కార్వేటినగరం ఎస్ఐ వెంకటకృష్ణ, ఎస్ఆర్ పురం ఎస్ఐ రాజు కుల్లయ్యప్ప, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

పక్కాగా బిసీజి వాక్సినేషన్

యాదమరి, మే 30 ప్రభాతవార్త:
బిసిజి వాక్సినేషన్ కార్యక్రమంను పక్కాగా చేపట్టి పూర్తి చేయాలని యాదమరి పిహెచ్‌సి సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ అన్నారు. యాదమరి పిహెచ్‌సి పరిధిలోని పెరుమాళ్ళపల్లి గ్రామంలో జరుగుతున్న బిసీజి వాక్సినేషన్‌ను గురువారం సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారిలో టిబి జబ్బు ఎక్కువగా వస్తుండటంతో దీనికి కట్టడి చేయడానికి బిసీజి వాక్సినేషన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ వాక్సిన్ వేయించుకోవడం ద్వారా ఎలాంటి ఇబ్బంది వుండదని, టిబి బారిన పడకుండా ఈ వాక్సిన్ సంరక్షిస్తుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీపతి, అనుసూయ, మహిళా ఆరోగ్య కార్యకర్త జోయతి, ఆశా కార్యకర్తలు వినయి, అరుణలత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్మహత్యా యత్నానికి ప్రేరేపించిన వ్యక్తిపై కేసు నమోదు

చౌడేపల్లి, మే 30 ప్రభాతవార్త
నిన్నే ప్రేమిస్తున్నా...పెళ్ళి చేసుకుందాం రా...అంటూ మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి తర్వాత కులాలు వేరంటూ నిరాకరించి, బాలికను ఆత్మహత్యా యత్నానికి ప్రేరేపించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు...మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ బుటకపల్లికి చెందిన ఆనంద్(18) ఓ మైనర్(15)ను ప్రేమిస్తున్నానని నమ్మబలికాడు. అంతే కాకుండా పెళ్ళి చేసుకొంటానని ప్రమాణం చేసాడు. దీంతో బాలిక అతని మాటలు నమ్మింది. తీరా కులాలు వేరనీ, తన తల్లిదండ్రులు చూసిన సంబంధాన్ని చేసుకొంటానని బాలికతో ఆనంద్ చెప్పాడు. దీనితోపాటు తనను విడచిపెట్టి ఏమైనా చేసుకోమని ప్రేరేపించాడు. దీంతో మనస్తాపానికి చెందిన మైనర్ బాలిక ఈనెల 15తన ఇంట్లోనే ఉరేసుకొంది. గుర్తించిన సోదరుడు ఉరికి వేలాడుతున్న బాలికను రక్షించి మదనపల్లి తర్వాత తిరుపతికి తరలించారు. అయితే ప్రస్తుతం బాలిక మానసిక పరిస్థితి దారుణంగా తయారైంది. కోలుకొనేందుకు రెండేళ్ళు పడుతుందని వైద్యులు తెలిపారు. ఈమేరకు బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదుపై ఆనంద్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

అన్ని పార్టీలు,వర్గాలు ఇసి నిబంధనలు పాటించాలి

-బహుజన సమాజ్ శ్రీనివాసులు పిలుపు

పుంగనూరు, మే 30 ప్రభాతవార్త : జూన్ 4తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో నియోజకవర్గంలో అన్ని పార్టీలు, వర్గాలు,పార్టీల శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు ఎన్నికల కమీషన్ సూచించిన మార్గదర్శకాలను పాటించాలని బహుజనసమాజ్ పార్టీ కన్వీనర్,సీనియర్ న్యాయవాది టి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బిసి సంఘ నాయకుడు కృష్ణమూర్తి అధ్వర్యంలో జరిగిన సమావేశానికి న్యాయవాది శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎవరుగెలచినా,ఎవరు ఓడినా ప్రజలకు ఒరిగేదేమీలేదని,జనం ఇండ్లలో ఉండి ఫలితాల రోజున సంయమనం పాటించాలన్నారు. బిసి నాయకుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ మహాకూటమి ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న సందర్భంగా సంబరాలు చేసుకోకుండా సమన్వయం పాటిస్తామన్నారు. కార్యక్రమం సుబ్రహ్మణ్యం, బహుజన సమాజ్ నాయకులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా వుండాలి : డిఎఫ్‌ఓ

బోయకొండ(చౌడేపల్లి), మే 30 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండపై అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వుండాలని జిల్లా ఫైర్ ఆఫీసర్ సి.పెద్దిరెడ్డి అన్నారు. గురువారం కొండపై పలుచోట్ల అగ్నిమాపక పరికరాలను పర్యవేక్షించారు. అదే విధంగా పరికరాల వాడకంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. యాత్రీకులు అధికంగా వుండే ప్రాంతాల్లో ఎలాంటి పరికరాలు వినియోగించాలి, కార్యాలయాల్లోనూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా కొండపై విద్యుత్ నిర్వహణాధికారి, లడ్డుపోటు, అర్చకులు, రాత్రి పర్యవేక్షకులు అగ్నిప్రమాదాల పట్ల అప్రమతంగా వుండాలన్నారు. ఆలయంలోని రాత్రి భద్రతా సిబ్బందికి అధునాతన టార్చ్‌లైట్లనందించారు. ఆలయ ఛేర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళి, పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు, ఆలయ, అగ్నిమాపక అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

కాజూరు బాలాజీ జన్మదినం పురస్కరించుకుని అన్నదానం

చిత్తూరు, మే 30 ప్రభాతవార్త: జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ జన్మదినం పురస్కరించుకొని గురువారం చిత్తూరు నగర పరిధిలో పలు చోట్ల తెలుగుదేశం నాయకులు, కాజూరు బాలాజీ అభిమానులు అన్నదానం నిర్వహించారు. గిరింపేట సర్కిల్ చౌడేశ్వరమ్మ గుడి వద్ద ఆయన అభిమానులు శంకర్, మంజుల, బన్నీ రమేష్, మల్ల నాగేశ్వరరావు, అత్తుభాయ్, జీలాని, గోపి, కిషోర్, ప్రసాద్, నారాయణ, నవీన్‌ల ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాజూరు బాలాజీ అభిమానులు భారీ కేక్‌ను కట్ చేసి స్థానికులకు పంచి పెట్టారు. అలాగే మురకంబట్టు సర్కిల్ వద్ద కాజూరు బాలాజీ అభిమానులు ఆయన జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేసి నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిత్య, ఉదయ్, శ్రీను, శ్రీధర్, మూర్తి, కుమార్, తారక్, తెలుగు యువత నగర అధ్యక్షుడు యువరాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాజూరు బాలాజీ జన్మదినంను పురస్కరించుకుని బలిజసంఘం ఆధ్వర్యంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగుంట కిషోర్, దేవినేని యశ్వంత్, బాబు రాయల్, సాయి, మంజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ నుంచి తరగతులు ప్రారంభం

చౌడేపల్లి, మే 30 ప్రభాతవార్త
స్థానిక ప్రభుత్వ కళాశాలలో జూన్ మొదటి తారీఖు నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ప్రిన్సిపాల్ జయప్రకాష్ తెలిపారు. అదే విధంగా కళాశాల నందు మొదటి సంవత్సరం చేరే విద్యార్థులకు ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వుందనీ, ఉత్తీర్ణలో పోటీ పడుతున్నామని ఆయన వివరించారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

తెదేపా శ్రేణులపై వైకాపా నేతల దాడి..

పోలీసులకు ఫిర్యాదు

రామకుప్పం, మే 30 ప్రభాతవార్త మండలంలోని ఆరిమానుపెంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ శ్రేణులపై 89 పెద్దూరుకు చెందిన వైకాపా నేతలు బుధవారం రాత్రి దాడి చేశారు. దీంతో బాధితులు రామకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం మేరకు.. ఆరిమానుపెంటకు చెందిన తెదేపా మాజీ ఎంపిటిసి నరసింహులు అతని స్నేహితులు చంద్రబాబు, గణపతి, బెంగళూరు గోపాల్‌లు నరసింహులు కారులో స్వగ్రామంకు వస్తుండగా మార్గమధ్యంలో 89 పెద్దూరుకు చెందిన వైకాపా నేతలు సత్య, చం ద్రశేఖర్, వెంకటేష్ అనే ముగ్గురు కలసి తమ కారుకు అడ్డుపడి ఇనుప రాడ్లు, కత్తులతో దాడికి దిగినట్లు పేర్కొన్నారు. ఇంతకుముందు సైతం మాపై కేసులు పెట్టి ఏం పీకారు కత్తులతో మీ గొంతులు కోస్తామని కత్తిని బయటికి తీశారని దీంతో తాము ప్రాణాలు అరచేతపట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు పరుగులు తీసినట్లు నరసింహులు ఫిర్యాదులో పేర్కొన్నాడు. తమకు ప్రాణహాని ఉందని తమకు రక్షించాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా రామకుప్పం మండలంలో ఇటీవలి కాలంలో దేశం శ్రేణులపై దాడులు జరగడం ఇది మూడోసారని పోలీసులు శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తున్న వైకాపా నేతలపై చర్యలు తీసుకోవాలని దేశం శ్రేణులు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో జాబ్ అచీవర్స్ డే

కుప్పం రూరల్, మే 30 ప్రభాతవార్త కుప్పంలోని డా॥ వైసి జేమ్స్ ఎన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో గురువారం జాబ్ అచీవర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు 150మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ఎంపికయ్యారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ జగన్నాథరావు మాట్లాడుతూ ఎన్‌బిఎ బృందం న్యూఢిల్లీ నుంచి వచ్చి మార్చి నెలలో 22-24వతేది వరకు తనిఖీలు చేపట్టారన్నారు. ఈ నెల మొదటివారంలో కళాశాలకు ఎన్‌బిఎ అక్రిడిటేషన్ లభించినట్లు తెలిపారు. కాలేజ్‌కు కంప్యూటర్ ఇంజనీరింగ్ కోర్సుతో సహా మూడు కోర్సులకు ఎన్‌బిఎ గుర్తింపు లభించిందన్నారు. తద్వారా ప్రభుత్వాలనుంచి స్పెషల్ గ్రాంట్లు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు.రాష్ట్రంలోనే ఎన్‌బిఎ గుర్తింపు పొందిన తొలి ప్రభుత్వ కళాశాల ఇదేనన్నారు. కాగా పాలిసెట్ సర్టిఫికెట్ల పరిశీలన జూన్ 6వతేదికి మార్చారన్నారు. 7-10తేదీల్లో ఆప్షన్ల నమోదు, 13న సీట్లకేటాయింపు ఉంటుందన్నారు.

నంజంపేటలో ఇరువర్గాల ఘర్షణ.. కేసులు నమోదు

శాంతిపురం, మే 30 ప్రభాతవార్త
మండలంలోని శివరాంపురం పంచాయతీ నంజంపేట గ్రామంలో బుధవారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. దీంతో ఇరువర్గాల వారు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానికుల కథనం మేరకు వివరాలిలా..గ్రామానికి చెందిన కృష్ణమూర్తి, అతని అనుచరులు కొందరు ఉమాశంకర్, నాగభూషణం, గిరిప్రసాద్ అనే వ్యక్తులపై దాడికి దిగారన్నారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుందన్నారు. ఈసంఘటనలో పలువురు తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నారు. కాగా ఈసంఘటనకు సంబంధించి విసికె పార్టీ అభ్యర్థి గోవిందప్ప మీడియాతో మాట్లాడుతూ తన సోదరుడు కృష్ణమూర్తిపై ప్రత్యర్థులు రాళ్లతో దాడి చేశారని పేర్కొన్నారు. కాగా ఇరువర్గాల వారు పోలీసులను ఆ శ్రయించి ఫిర్యాదు చేయడంతో ఇరువర్గాలపై రాళ్లబూదుగూరు పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

దాడి కేసులో ఇద్దరి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

రామకుప్పం, మే 30 ప్రభాతవార్త
మండలంలోని ఆరిమానుపెంట గ్రామంలో దేశం శ్రేణులపై వైకాపా నేతలు దాడికి పాల్పడ్డ సంఘటనలో ముగ్గురు వైకాపా నేతలు సత్య, చంద్రశేఖర్‌లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి వారిని రిమాండుకు ఆదేశించినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. మండలంలో ఎవరైనా శాంతిభద్రతల చర్యలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ సైతం సజావుగా జరిగేలా రాజకీయ నేతలు సహకరించాలని కోరారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

వెంకటగిరిలో ఉచిత యోగా శిక్షణ

వెంకటగిరి మే 30 ప్రభాతవార్త: నేటి యాంత్రిక జీవనంలో మనుషులు మానశిక ప్రశాంతతను కోల్పోతున్నారని, అదేవిధంగా పని వత్తిడి వల్ల ఆరోగ్య సమస్యలు, ఇంకా పలురకాల ఇబ్బందులకు ప్రజలు నిత్యం సతమతమవుతున్నారని, వీటిని అన్నింటిని జయించాలంటే ప్రతి మానిషికి యోగా ఎంతో అవసరమని యోగా గురువు మేరిగ రమేష్ అన్నారు.గురువారం ఆయన విలేఖర్లుతో మాట్లాడుతూ శారీరక శ్రమ పూర్తిగా లేక పోవడంతో పాటు ప్రజలు యంత్రాల వైపు మొగ్గు చూపడంతో పలు రకాల వ్యాధులకు వస్తున్నాయని తెలిపారు. ప్రపంచం అంతా యోగా వైపు చూస్తున్న తరుణంలో వెంకటగిరి కి చెందిన మేరిగ రమేష్ అనే యోగా గురువు వెంకటగిరిలో పతంజిలి యోగా మరియు రూరల్ ఎడ్యుకేషన్ సోసైటి ఏర్పాటు చేసి ఉచితంగా యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.పట్టణంలో 20 సంవత్సరాలు యోగా శిక్షణ ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్థలం కేటాయిస్తే అక్కడ యోగా కేంద్రం ఏర్పాటు చేసి వందలాది మందికి ఉచితంగా యోగా శిక్షణ ఇస్తామని, అందుకు పట్టణ వాసులు పాలకులు, అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు.

చర్మకారులకు ప్రభుత్వం చేయుతనివ్వాలి

-ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ కన్వీనర్ మంగలపూరి సురేష్‌మాదిగ

వెంకటగిరి మే 30 ప్రభాతవార్త:
సమాజంలో అణగారిన చర్మకార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం చేయూతనివ్వాలని ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ కన్వీనర్ మంగలపూరి సురేష్‌మాదిగ అన్నారు. గురువారం అయిన విలేఖర్లుతో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పట్టణంలో నడిబొడ్డున కైవల్యనది గట్టు పైన కొందరు బంకులు ఏర్పాటు చేసుకోని మరికొందరు రోడ్డు పైనే చర్మకారు వృత్తిపై జీవనం సాగిస్తు చేతి నిండా పనిలేక చాలిచాలని దుర్భర జీవనం సాగిస్తున్నారని తెలిపారు.కనీసం తమ పిల్లలకు మంచి చదువులు లేక కుటుంబం పోషణ కూడా కష్టతరంగా మారినట్లు వివరించారు.పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేదని తెలిపారు.ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను చర్మకార్మికుల కుటుంబాలు అభివృద్ధికి హెచ్చించిన నిధులు పక్కదారికి పట్టడంతో వీరి జీవనం దారుణంగా మారిందని ఆరోపించారు.ప్రభుత్వం ఇంటి స్థలం,ఇల్లు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని కోరారు.

జూన్ 4తో వైసీపీ అరాచక పాలనకు చరమగీతం

కోట, మే 30 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రజలు జూన్ 4తో వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడబోతున్నారని తిరుపతి జిల్లా టిడిపి బిసిసెల్ ప్రధాన కార్యదర్శి తీగల సురేష్‌బాబు అన్నారు. గురువారం ఆయన కోటలో విలేఖరులతో మాట్లాడుతూ 2019లో ఒక్క ఛాన్స్ అని చెప్పి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను మోసగించారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. అన్నపూర్ణ వంటి ఆంధ్రప్రదేశ్‌ను అప్పులపాలు చేశారని విమర్శించారు. ఇలాంటివి ఏ రాష్ట్రంలోనూ చూడలేదని పేర్కొన్నారు. అందుకే ఈ నెల 13న జరిగిన ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన అభ్యర్థులకు మద్దతుగా ప్రజలు ఓట్లు వేశారన్నారు. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగల సత్తా ఒక్క చంద్రబాబుకే ఉందన్నారు. జూన్ 4న ఓట్ల లెక్కింపుతో ప్రజాతీర్పు వెల్లడవుతుందని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు.

రెండు పద్ధతుల్లో పింఛన్లు పంపిణీకి ఆదేశాలు

కోట, మే 30 ప్రభాతవార్త
సామాజిక భద్రత పింఛన్లను జూన్ 1వ తేదీ నుంచి రెండు పద్ధతుల్లో పంపిణీ చేయాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉన్నతాధికారులు ఉత్తర్వులిచ్చారు. గత నెలలో ఇచ్చిన తరహాలోనే కొంతమంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని, మిగిలిన వారికి ఇళ్లకు వెళ్లి అందించేందుకు అనుమతించారు. ఈ నిధులను ఒకటి రెండురోజుల్లో గ్రామ, వార్డు సచివాలయాల కార్యదర్శులు బ్యాంకులను తీసుకొచ్చి అందజేయాలని ఉత్తర్వులిచ్చారు. గత నెలలో డిబిటి ద్వారా ఇవ్వని వారికి ఈ సారి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలని ఆదేశించారు.

ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వెంకటగిరి టౌన్, మే 30, ప్రభాతవార్త
సిఐటియు 54వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా కాసీపేట ఏరియాలో గల సిఐటియు ఆఫీసు వద్ద సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ ఐక్యత, పోరాటం నినాదంతో 1970 మే 30న సిఐటియు ఆవిర్భవించిందన్నారు. సిఐటియు దేశంలో అతి పెద్ద కార్మిక సంఘంగా కార్మిక హక్కుల పరిరక్షణకై, ఉద్యమించే వేగుచుక్క సిఐటియు అని అన్నారు. సిఐటియు ఆవిర్భవించినప్పటి నుండి ఇప్పటి వరకు అనేక పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన చరిత్ర సిఐటియుదని అన్నారు. స్కీం వర్కర్స్ అంగన్వాడీలు, ఆశావర్కర్స్, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, వేతనాలు పెంపుదల కోసం దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలు విస్తరింప చేయడం జరిగిందన్నారు. రైతు వ్యతిరేక నల్లచట్టాలను రద్దు చేయాలని రైతు సంఘాలు చేపట్టిన ఉద్యమంలో సిఐటియు మద్దతు తెలిపి వారికి అండగా పోరాడిందని అన్నారు. సిఐటియు ఆశయ లక్ష్యసాధన కోసం మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రసాద్, హరి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి వారే అరాచకాలు సృష్టించేది

మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి టౌన్, మే 30, ప్రభాతవార్త

ఎన్నికల సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అరాచకాలు సృష్టించారని మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ ఆరోపించారు. జూన్ నెల 4వ తేదీ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అల్లర్లు చేయరాదని, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని పోలీసులు ఆయనకు, టిడిపి నాయకులకు నోటీసులు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ పోలీసులు టిడిపి వారికి నోటీసులు జారీ చేయాల్సిన అవసరం లేదని వైసిపి వారికి చేయాలని తెలిపారు. వైసిపి వారే అల్లర్లకు పాల్పడుతున్నట్లు విమర్శించారు. టిడిపి అభ్యర్థి పులివర్తి నాని పై వైసిపి వారు దాడి చేసే గాయపరిచారని విమర్శించారు. రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నట్లు తెలిపారు. మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వరరావు కూడా పోలీసులు నోటీసు జారీ చేశారు.

వేరుశనగ పంట సాగుకు మంచి అదును

ఏడిఏ నాగార్జున సాగర్

వెంకటగిరి టౌన్, మే 30, ప్రభాతవార్త
రైతులు జూన్ నెలాఖరు వరకు వేరుశెనగ పంటను ఏవో సుజాత సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మండలంలో 16 ఎకరాల్లో వేరుశనగ పంట ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేస్తున్నట్లు తెలిపారు. బోర్లలో తగినంత నీరు లేనందున వరి పంటను సాగు చేయరాదని సూచించారు. టీఏజి 24, టిసిజి 1964 రకాలను రైతులు సాగు చేసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం వేరుశనగ పంట పూత దశలో ఉందని రైతులు కాపాడుకోవాలని తెలిపారు. రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

టిడిపి నేత మృతి పార్టీకి తీరని లోటు

మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ

బాలాయపల్లి, మే 30 ప్రభాతవార్త
సీనియర్ టిడిపి నేత చెలికం భాస్కర్ రెడ్డి మృతి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. భాస్కర్ రెడ్డి ఉత్తరక్రియల్లో ఆయన టిడిపి నాయకులు పాల్గొన్నారు. పార్టీ కోసం ఆయన ఎనలేని సేవ చేసినట్లు తెలిపారు. భాస్కర్ రెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఆయన చిత్రపటం వద్ద పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, మాజీ ఎంపిపి పి. వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోటేశ్వర రెడ్డి, పవ్వు చంద్రమౌళి రెడ్డి తదితరులు ఉన్నారు.

భాస్కర్‌రెడ్డి మృతి బాధాకరం : రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి టౌన్, మే 30, ప్రభాతవార్త
పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు చెలికం భాస్కర్ రెడ్డి మృతి బాధాకరమని వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. భాస్కర్ రెడ్డి ఉత్తర క్రియల్లో ఆయన పాల్గొని చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. భాస్కర్ రెడ్డి మృతి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బంగారు పేటకు చెందిన వెంకటరమణయ్య మృతి చెందడంతో చిత్రపటంకు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట వైసిపి పట్టణ కన్వీనర్ ఢిల్లీ బాబు కౌన్సిలర్ సుబ్బారావు, నాయకులు ఉన్నారు.

భవిత పాఠశాలలో విద్యార్థులను చేర్చండి

సూళ్లూరుపేట, మే 30 ప్రభాతవార్త

దివ్యాంగులను భవిత పాఠశాలలో తప్పకుండా చేర్చాలని జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి బాధిత తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన సూళ్లూరుపేట పట్టణంలోని గణపతినగర్, బాపూజీ కాలనీ, సూళ్లూరు, సాయినగర్‌లో పర్యటించి సహిత విద్య ఉపాధ్యాయులు గుర్తించిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలను, వారి తల్లిదండ్రులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భవిత స్కూలులో చేర్చితే దివ్యాంగులైన పిల్లలకు అవసరమైన ఉపకరణాలు, బోధనకు సంబంధించిన కిట్లను అందిస్తామని చెప్పారు. భవిత కేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న సేవలను ఆయన వివరించారు. కేంద్రాలలో ఉచితంగా ఫిజియోథెరపి, స్పీచ్ థెరపి, ప్రత్యేక విద్యను శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే అందజేస్తారని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్చాలని కోరారు. మే 1వ తేదీ నుంచి 40 రోజుల పాటు ఈ ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవిత స్కూలు ఉపాధ్యాయురాలు విటి భార్గవి పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పూతలపట్టు,మే 30 ప్రభాతవార్త:పూతలపట్టు మండలం చిత్తూరు-తిరుపతి జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. ముందు వెళ్ళుతున్న లారీని, వెనుక ద్విచక్ర వాహనంలో వస్తున్న యువకుడు ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. వివరాలు ఇలా వున్నాయి. చిత్తూరు-తిరుపతి జాతీయ రహదారిపై పూతలపట్టు మండల, బి.కొత్తకోట వద్ద ముందు వెళ్ళుతున్న లారీని వెనుక వైపు నుండి మోటార్ వాహనంపై వస్తున్న చరణ్(32) ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వస్తున్న చరణ్ అక్కడిక్కడే మృతి చెందారు. ఈ మేరకు పూతలపట్టు పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి!

ఏర్పేడు,మే 30 ప్రభాతవార్త: ఏర్పేడు-కాబాక రోడ్డు నందు కొత్తగా నిర్మిస్తున్న జాతీయ రహదారిలో నిర్మిస్తున్న బ్రిడ్జి కింద ఓ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓట్ల లెక్కింపు రోజు అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

- వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ విశ్వనాథరెడ్డి

చిత్తూరు, మే 30 ప్రభాతవార్త: ఓట్ల లెక్కింపు రోజు, ఆ తరువాత ఎవరైనా ఎక్కడైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చిత్తూరు వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ విశ్వనాథరెడ్డి స్పష్టం చేశారు. చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో గురువారం రాజకీయ నాయకులు, ట్రబుల్ షూటర్స్‌తో ఇన్స్‌పెక్టర్ విశ్వనాథరెరడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్స్‌పెక్టర్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు రోజు, ఆ తరువాత ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా చేసినా, ప్రజా శాంతికి భంగం వాటిల్లే పనులు చేసిన వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

యువత నైపుణ్యాలపై పట్టు సాధించాలి

-ఐఐఎంలో సీటు సాధించిన కౌటిల్య విద్యార్థులకు వైస్ చాన్స్‌లర్ ప్రశంస

తిరుపతిరూరల్, మే30 ప్రభాతవార్త: తిరుపతి ముత్యాలరెడ్డిపల్లి కూడలిలో వద్ద వున్న 'కౌటిల్య ఇన్‌స్టిట్యూషన్' సంస్థకు చెందిన 20మంది విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో, టాప్ బిజినెస్ స్కూల్స్‌లో ఎంబిఎ అడ్మిషన్స్ సాధించిన విషయం తెల్సిందే. అత్యంత ప్రతిష్టాత్మక కాలేజ్‌లలో అడ్మిషన్స్ సాధించిన 'కౌటిల్య ఇన్‌స్టిట్యూషన్' విద్యార్థులను ఎస్వీ యూనివర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి ప్రశంసించారు. గురువారం కౌటిల్య ఇన్‌స్టిట్యూషన్‌లో 'అచీవర్స్ మీట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్వీ యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, ఎస్.వి.యూనివర్శిటీ క్యాంపస్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు జాతీయ విద్యా సంస్థలలో అడ్మిషన్స్ పొందడం గర్వంగా ఉందన్నారు. కౌటిల్య ఇన్‌స్టిట్యూషన్ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ తిరుపతిలో కౌటిల్య సంస్థను 16 సంవత్సరాల క్రితం నెలకొల్పడం జరిగిందని, ఒకే ఒక క్యాట్ స్టూడెంట్‌తో మొదలు పెట్టి, ఈ రోజు ప్రతి సంవత్సరం దాదాపు 10మంది స్టూడెంట్స్‌ను టాప్ ఐఐఎంలకు పంపించగలిగామంటే, దీని వెనక కఠోర శ్రమ, సహనం దాగి ఉందన్నారు. మారుతున్న కాలానికి కేరీర్‌ను నిలబెట్టుకోవాలంటే ఆధునాత నైపుణ్యాలతో పాటు, దృఢమైన వ్యక్తిత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. జిల్లాలో ఎవరైనా క్యాట్ విద్యార్థులు ఐఐఎం అడ్మిషన్స్ సంబంధించి ఉచిత గైడెన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్శిటీ క్యాంపస్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆర్.వి.ఎస్. సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

తగ్గని భక్త జనం...వేసవి ఎండలను లెక్క చేయని వైనం

20వేల మంది దర్శనం

శ్రీకాళహస్తి,మే 30 ప్రభాతవార్త :వేసవి సెలవుల్లో దేశ నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు.ఎండలు దడ పుట్టిస్తున్నాయి.పట్టణంలోని వీధుల్లో సెగలు చిమ్ముతుంది. జనం అలసి పోతున్నారు. అయినా లెక్క చేయక భక్తి భావంతో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి తరలి వస్తున్నారు. గురువారం 20వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు దేవస్థానం ప్రకటించింది. ఉదయం నుంచి భానుడు తమ ప్రతాపాన్ని చూపుతున్నా భక్తులు ఖాతరు చేయలేదు.ఇక ఆలయంలో గురుదక్షిణామూర్తి అభిషేకాలకు కూడా టిక్కెట్లు ఖరారు చేసారు. గురువారం రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న వారు 2223 మంది కగా ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లును కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 1566 మంది గా తెలిపారు.స్వామి అమ్మవార్లకు 56 అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 25 జరిగాయి. గురుదక్షిణామూర్తికి 181,శనీశ్వరాభిషేకాలు 14 జరిగినట్లు తెలిపారు.

దళారులకు భలే ఆదాయాలు:

శ్రీకాళహస్తీశ్వరాలయం దళారుల అడ్డాగా మారింది. ఇక్కడ ఎవ్వరూ అడగక్కుండా ఉంటే దర్శనాల ద్వారా ప్రతి రోజూ మూడు నుంచి నాలుగు వేలు జేబులు నింపుకొని పోతున్నారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. ఇక శ్రీకాళహస్తీశ్వరుని ఆదాయాలను దళారులు కొల్లగొడుతున్నారు. నెలకు వేలకు వేలు జీతాలు తీసుకునే ఉద్యోగులు,అధికారులు మాత్రం మౌనం వహిస్తున్నారు.ఇక దళారులకు అనుకూలంగా భక్తుల కదలికను గమనిస్తూ సొమ్ము చేసుకోవటానికి పిఆర్ఓ కార్యాలయాన్ని ఓంకార మఠం ఎదురుగా ఉన్న వేదికను కూల్చి తయారు చేసారు. ఇక్కడ జరిగే ప్రతి పూజలకూ ప్రతి ఒక్కరికి వాటాలు.కాబట్టి ఎవరికి వారు సర్దుకుంటున్నారు.

జాతీయ స్థాయిలో మంగళపల్లి విద్యార్థుల ప్రతిభ

బంగారుపాళ్యం, మే 30 ప్రభాతవార్త: గణిత ఓలంపియాడ్ నిర్వహించిన మాథ్స్ పోటీ పరీక్షల్లో మంగళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించారు. పాఠశాలకు చెందిన 10వ తరగతి విభాగం నందు రేవతి, 9వ తరగతి విభాగంలో పునీత్‌లు జాతీయ స్థాయిలో ప్రథమ స్థానాలు కైవసం చేసుకున్నట్లు పాఠశాల గణిత అధ్యాపకుడు అరుణశివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా గ్లోబల్ ఓలింపియాడ్ ప్రతినిధి జగత్‌బాబు మాట్లాడుతూ ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుండి 1,200 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. మంగళపల్లి జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఈ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు బంగారు పతకాలు, 9 మంది విద్యార్థులు ప్రసంశాపత్రాలు సాధించారు. ఎంఇఒ నాగేశ్వరరావు, హెడ్మాస్టర్ రాజ్యలక్ష్మీ, ఇతర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

చియ్యవరంలో పారిశుధ్యలోపం వల్లనే రోగాలు

-మండల సమావేశంలో వైద్యులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి ఉన్నం నిర్మలవాసుదేవనాయుడు,

తొట్టంబేడు, మే 30 ప్రభాతవార్త : మండలంలోని చియ్యవరం గ్రామంలోనే పారిశుద్యలోపం వల్లనే రోగాలు వస్తున్నాయని కాసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ తెలిపారు. గురువారం ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎంపిపి ఉన్నంనిర్మల అధ్యక్షతన ఎన్నికల కోడ్ ఉన్నందున నిబంధనల మేరకు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో కేవలం నాలుగు అంశాలకు మాత్రమే పరిమితమైంది. గ్రామీణ తాగునీటి సరఫరా మరియు పారిశుద్య విభాగంపై ప్రగతిపై సమీక్ష, వైద్య మరియు ఆరోగ్యశాఖపై ప్రగతిపై సమీక్ష, వ్యవసాయశాఖ ప్రగతిపై సమీక్ష, విద్యాశాఖ సమగ్ర శిక్ష ప్రగతిపై సమీక్షల అంశాలను మాత్రమే అజెండాలో పొందుపరచారు. జడ్పీ ఆదేశాల మేరకు మాత్రమే వీటిపై చర్చసాగనుందని ఎంపిడిఓ తెలిపారు. ఈసందర్భంగా కాసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చియ్యవరం గ్రామంలో పారిశుధ్యం అధ్వాన్నంగా మారిందని మురుగునీటి కాలువల్లో సిల్టు పేరుకుపోవడంతో రోడ్లపైనే మురుగునీటి ప్రవాహం ఉందని అంతేకాకుండా తాగునీరు కలుషితం అవవడంతో గత ఏడాది డిసెంబర్‌లో ఈ గ్రామం నుంచి సుమారు 30 నుంచి 40మంది వరకు డెంగ్యూ జ్వరాల బారిన పడ్డారని తామే చికిత్స చేశామన్నారు. ఇక తొట్టంబేడు-1లో కూడా ఓవర్‌హెడ్ ట్యాంకు క్లోరినేషన్ చేయాలని వైద్యాధికారి తెలిపారు. కాసరం, తొట్టంబేడు ఆరోగ్య కేంద్రాలు 24గంటలు వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కాసరం పరిధిలో నెలకు 25కాన్పులు చేస్తున్నట్లు తెలిపారు. తాగునీరు కలుషితం అవడం వల్లనే వాంతులు, విరోచనా లతో బాధపడుతున్నారన్నారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతలకు కావాల్సిన ఎరువులను ముందుగా ఆర్‌బికెలో నమోదు చేసుకోవాలని యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇక రైతులకు జనుములు, జీలగలు, పిల్లి పెసలు 50శాతం సబ్సిడీలో బయెమెట్రిక్ ద్వారా అందిస్తామన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ సిబ్బంది మాట్లాడుతూ చేతిపంపుల మరమ్మత్తులతో పాటు కంచనపల్లిలో నీటి సమస్య ఉందని దీన్ని వెంటనే పరిష్కరిస్తామన్నారు. విద్యాశాఖ తరపున ఎంఈఓ-2 భాస్కర్ మాట్లాడుతూ పదోతరగతిలో 87శాతం ఉత్తీర్ణత సాధించామని 60 ప్రైమరీ,12 ఉన్నత పాఠశాలలు,ఓ జూనియర్ కళాశాల ఉందనానరు. 34 పాఠశాలల్లో నాడు నేడు పనులు రెండో విడత 70శాతం పనులు పూర్తయ్యాయని ఈఏడాది నోట్సులు, పాఠ్య పుస్తకాలు, బెల్టులు ఇప్పటికే చేరాయన్నారు. ఇక పనులు వేగవంతం చేసి సత్వరం పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్, ఇఓపిఆర్‌డి తరుణాక్షరెడ్డి, సూపరింటెండెంట్ మధుసూధన్, సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్, జూనియర్ అసిస్టెంట్ మునిరత్నం, కంప్యూటర్ ఆపరేటర్ చిరంజీవి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భాష్యం పాఠశాలలో కిడ్స్ వెకేషన్-3

తిరుపతి విద్య, మే 30 ప్రభాతవార్త : స్థానిక న్యూ బాలాజీ కాలనీ ప్లాట్స్‌లో ఉన్న భాష్యం జెడ్‌సిఓ క్యాంపస్‌లో జోన్‌లో ఇన్చార్జి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మే ఒకటో తారీకు నుండి 28వ తేది వరకు కిడ్స్ వెకేషన్ వేల-3ను నిర్వహించడం జరిగింది. ఇన్నాళ్లు పుస్తకాలు, పరీక్షలతో అలసిపోయిన చిన్నారులు వేసవి సెలవులకు బాగా ఎంజాయ్ చేయాలని అనుకుంటారు. ఎంతో విలువైన ఈ సమయాన్ని వినియోగం విజ్ఞానం మేళవించేలా కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం కోసం భాష్యం విద్యా సంస్థలు కిడ్స్ వెకేషన్ వేల - 3లు నిర్వహించారు. సరదాగా గడుపుతూనే కొత్త నైపుణ్యాలు నేర్చుకుంటే ఈ పోటీ ప్రపంచంలో మనమే ఉంటామని అదే విధంగా దీనికోసం పిల్లలు పలు రకాలైన ఆక్టివిటీస్ వోకల్ మ్యూజిక్, ఓరిగామి, మ్యాథమెటిక్స్, హ్యాండ్ రైటింగ్ ఫిజికల్ ఫిట్నెస్ పెరిగేందుకు స్విమ్మింగ్, స్కేటింగ్ నేర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కిట్స్ వెకేషన్ వేల 3 ముగింపు కార్యక్రమానికి శార హాస్పిటల్ ఎంఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ రణధీర్ రాజు విచ్చేశారు.అనంతరం కిడ్స్ వెకేషన్ - 3లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్‌ను, ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో జెడ్ఇఒ లక్ష్మణ్, జడ్‌సిఓ ప్రిన్సిపాల్ నేతాజీ, తిరుపతి జోన్ ప్రిన్సిపాల్స్ శ్రీనివాసులు, బాలాజీ, ఆంజనేయులు, జడిసిఓ బిందు, మాధవి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

1.6 రేట్లు వృద్ధిని సాధించిన ఫ్లిప్ కార్ట్

తిరుపతి విద్య, మే 30 ప్రభాతవార్త : దేశంలోనే ఈ మార్కెటింగ్‌లో ప్రముఖ్యమైన ఫ్లిప్ కార్ట్ గ్రోసరీ 1.6 శాతం వృద్ధిని సాధించిందని ఆ సంస్థ హెడ్, ఉపాధ్యక్షులు హరికుమార్ తెలిపారు. స్థానిక ఓ ప్రైవేట్ హోటల్‌లో విలేకరులుతో మాట్లాడుతూ ప్రముఖ నగరాలైన బెంగళూరు చెన్నై, కొలకత్తా, ముంబై, న్యూ డిల్లీ వంటిమెట్రో నగరాలతో పాటు అనంతపురం, బెరహంపూర్ గోరఖ్పూర్, మొహరదాబాద్, నాగోల్ , సహర్స షిమోగా, వేలూరు వంటి ఇతర పట్టణాలతో సహదేశంలోని 200 నగరాలకు డెలివరీ అందిస్తున్న ఏకైక ఈ కామర్స్ ప్లేయర్ ఫ్లిఫ్ కార్ట్ గ్రోసరీ అని తెలిపారు. అగ్రశ్రేణి ఉత్పత్తులలో నూనెని, ఆట ప్యాక్ చేసిన ఆహారంతో పాటుగా టీ, కాఫీ వ్యక్తిగత సంరక్షణ వంటి ఎఫ్ఎంసి వస్తువులు ఉన్నాయన్నారు. తాజీ కిరాణా సామాగ్రిని సైతం తక్కువ ధరలకు వీలైనంత త్వరగా డెలివరీ చేస్తున్నామని, సంవత్సర సురక్షితమైన సేవలు వల్ల అనేక మంది వినియోగదారులు మనలను పొందామన్నారు. తమ వస్తువుల డెలివరీలో 50 శాతానికి పైగా ఎలక్ట్రిక్ వాహనాలనే వినియోగిస్తూ పర్యావరణ పరిరక్షణ కూడా సహాయపడుతున్నామని వెల్లడించారు. తమ సంస్థ అభివృద్ధికి సహాయపడుతున్న వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు. నాణ్యమైన సురక్షితమైన తమ సేవలను మరింతగా వినియోగించుకోవాలని వినియోగదారులను కోరారు.

రీవాల్యుయేషన్‌లో అకడమిక్ హైట్స్ విద్యార్థికి టాప్ స్కోర్

తిరుపతి విద్య, మే 30 ప్రభాతవార్త : స్థానిక ఎంఆర్ పల్లి కూడలి నందు ఉన్న అకడమిక్ హైట్స్ పాఠశాలలో 2023 -24 విద్యా సంవత్సర పదవ తరగతి పబ్లిక్ పరీక్షా రీవాల్యుయేషన్ ఫలితాలలో 600 మార్కులను గాను 594 మార్కులు విద్యార్థి ఎస్ ధనుష్ సాధించి టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్ హిమసాగర్ కృష్ణ విద్యార్థిని ప్రత్యేకంగా అభిందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల వద్ద మౌళిక సదుపాయాలను ఏర్పాటు

ఏర్పేడు, మే 30, ప్రభాతవార్త; మండలంలోని ఉపాధి కూలి పనులు చేస్తున్న ప్రతి పని వద్ద కూలీలకు అవసరమైన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సివి శ్రీనివాస ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని పల్లం పంచాయతీలో జరుగుతున్న పెర్క్యూలేషన్ పాండ్ పూడిక తీత పనులను గురువారం ఆయన అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఎండలు తీవ్రమవుతున్న దృష్ట్యా ఉదయం 6గంటలకు పనులు ప్రారంభించి 10గంటలకు కొలతల ప్రకారం పనులను ముగించుకొని వారి వారి ఇండ్లకు వారు చేరుకోవాలని పేర్కొన్నారు.అదే విదంగా రైతుల బోర్లూ, బావులలో నీళ్లు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాల్లో ఫారం ఫాండ్‌లు త్రవ్వి వర్షపు నీటిని ఒడిసిపెట్టి భూగర్భ జలాలను పెంపొంధించాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా ఫీల్డ్ అసిస్టెంట్లతో మండల స్థాయి సమావేశం ఎంపీడీఓ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈరోజు మొత్తం మీద 1800మంది కూలీలు మాత్రమే పనిచేస్తున్నారని సోమవారం నాటికి 3700మంది కూలీ పనులు చేసే విదంగా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిదంగా రైతులకు ఉపాధి హామీ పథకంలో పళ్లతోటల పెంపకానికి కల్పిస్తున్న భరోసా గురించి వివరించి వారందరిని తోటల పెంపకానికి ప్రోత్సహించాల్సిన భాధ్యత ఉపాధి సిబ్బందిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అవిలాల దేవరి, సిడిసియల్ ఆర్సి చంద్రశేఖర్ రాజు, భాను, పాండు, పాండజ బాలాజి రావు, సుమలత, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయద్దు : సిఐ

శ్రీకాళహస్తి, మే 30 ప్రభాతవార్త : సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయద్దని అర్బన్ సిఐ ఎస్‌వి. నరసింహారావు అన్నారు. గురువారం అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో సోషల్‌మీడియా గ్రూప్ అడ్మిన్‌లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ నరసింహారావు మాట్లాడుతూ ఏదైనా గ్రూపుల్లో రెచ్చగొట్టేవాఖ్యలు పెట్టిన వారిని గ్రూప్ అడ్మిన్లు మెసేజ్‌లను తొలగించాలని, ఒకవేళ వారు మాట వినకుంటే గ్రూపు నుంచి తొలగించాలని కోరారు. అలాగే కొందరు గ్రూపుల్లో అసభ్యకరంగా వివాదాలు సృష్టిస్తున్నారని వారిని తొలగించాలని కోరారు. గ్రూపు అడ్మిన్‌లు కూడా జాగ్రత్తగా ఉండాలని ఏదైనా గ్రూపుల్లో వివాదాలు నడుస్తుంటే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో సోషల్‌మీడియా గ్రూపు అడ్మిన్‌లు పాల్గొన్నారు.

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంపై అవగాహన ర్యాలీ

ఏర్పేడు, మే 30 ప్రభాతవార్త: పాపానాయుడుపేటలోని రాష్ట్రీయ సేవా సమితి(రాస్) మరియు టాటా ట్రస్ట్ సియస్‌కే తేజ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్ అండ్ రీసెర్చ్ వారి ఆధ్వర్యంలో గురువారం పాపానాయుడుపేటలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ర్యాలీని రాస్ సేవా నిలయం నుండి పాపానాయుడుపేట సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మత్తు బానిసల పునారావాస కేంద్రం ప్రాజెక్టు అధికారి అన్నాదొరై మాట్లాడుతూ చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు పొగాకుకు బానిసలవుతున్నారని దాని కారణంగా చిన్న వయస్సులోనే క్యాన్సర్‌కు గురవుతున్నారని దీన్ని అరికట్టాల్సిన భాధ్యత మన అందరిపై ఉందని తెలియ జేశారు. రాస్ మహిళా భారతి క్షేత్రస్థాయి అధికారి మాట్లాడుతూ ప్రతి ఆరు మాసాలకొకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలియ జేశారు. టాటా ట్రస్ట్ వారు నోటి క్యాన్సర్, బీపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. 150మందికి పరీక్షలు నిర్వహించి వాటిపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శిరీషారావు, అసిసెటంట్ ప్రొఫెసర్ సియస్‌కె ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ అండ్ సైన్స్ తిరుపతి వాళ్ల బృందం, రాస్ ఐ ఆర్‌సిఏ సిబ్బంది. ట్రస్ట్ సిబ్బంది, జిల్లా పొగ్రామ్ మేనేజర్ పివి హేమంత్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సర్వీసు రిజిస్టర్ చించివేతపై డివైఈఓ విచారణ

శ్రీకాళహస్తి, మే 30 ప్రభాతవార్త : పట్టణంలోని కొత్తపేటలో ఉన్న బాలికోన్నత పాఠశాలలో ఉంటున్న ఆంగ్లోపాధ్యాయురాలు త్రివేణికి సంబంధించిన సర్వీసు రిజిస్ట్రర్ ఇదే పాఠశాలలో ఉన్న ఓఅటెండర్ కోటమ్మ చించివేయడంతో వివాదం చోటుచేసుకుంది. ఈసంఘటనకు సంబందించి జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ శేఖర్‌కు సమాచారం అందడంతో దీనిపై విచారణకు పుత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ప్రభాకర్‌రాజును విచారణ చేపట్టాలని డిఈవో ఆదేశించారు. దీంతో గురువారం ఆయన పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయురాలు, అటెండర్‌ను ఇన్‌ఛార్జి హెచ్ఎం జయసుధ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన జరిగిన విషయాలపై క్షుణ్ణంగా విచారణ చేపట్టామని నివేదికను జిల్లా విద్యాశాఖాధికారికి అందిస్తామన్నారు. ఏది ఏమైనా ప్రశాంతమైన పాఠశాలల్లో ఉపాధ్యాయులు, అటెండర్ మధ్య వివాదాలు చెలరేగడం మంచిపద్ధతి కాదన్నారు. ఇలాంటి సంస్కృతికి చరమగీతం పాడాలన్నారు. విచారణలో ఉపాధ్యాయులు ఆనందబాబు, క్లర్క్ బాష, ఎంఈవోలు భువనేశ్వరి, ఎ.బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడ్డ ముగ్గురు అరెస్టు

వెదురుకుప్పం, మే 30 ప్రభాతవార్త :దొంగతనాలకు పాల్పడ్డ ముగ్గురు నింధితులను అరెస్టు చేసిన్నట్లు కార్వేటినగరం సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ సత్యబాబు తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి .... వ్యవసాయబావి మోటార్లు, విద్యుత్ స్టార్టర్లు, జేసిబి, ఇతర వాహనాల బ్యాటరీలు, ద్విచక్ర వాహనం చోరికి పాల్పడ్డ వ్యక్తును అదుపుతోకి తీసుకుని అరెస్టు చేశామన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు చోరీకి పాల్పడ్డ వ్యక్తులను పట్టుకోవడంకు స్పషల్ టీంతో పాతగుంట పరిసర ప్రాంతంలో తనిఖీలు చేస్తుండుగా గురువారం వారిని పట్టుకున్నట్లు చెప్పారు.మండలంలోని నల్లవెంగనపల్లె పంచాయితీ కలిమిచేను గ్రామంకు చెందిన రాశేఖర్, జక్కదొన పంచాయితీ ఒంటిల్లుకు చెందిన ప్రతాప్, బొమ్మయ్యపల్లె పంచాయితీ రామకృష్ణాపురంకు చెందిన జయరాంలు దొంగతనాలకు పాల్పడిన్నట్లు వానిరి అరెస్టు చేసి కేసు నమోదు చేసిన్నట్లు చెప్పారు. నింధుతుల వద్ద బ్యాటరీలు, హిరో బైక్, స్వాధీనం చేసుకోగా వాటి విలువ సుమారు 1,30,000 రూపాయాల వరకు ఉంటుందన్నారు. నింధితులను పుత్తూరు కోర్టులో హాజరుపరచగా సీజే వారికి రిమాండ్ ఆదేశించిన్నట్లు తెలిపారు. కేసు పై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేషగిరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిఐటియు ఆవిర్భవ దినోత్సవం

ఐక్యత, పోరాటం నినాదాలతో సిఐటియు ఏర్పడింది

-సీనియర్ నాయకులు టి. వెంకటరామిరెడ్డి

గూడూరు, మే 30 ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగాయి. సిఐటియు, సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్యాలయం ఆవరణంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు టి. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ 1970 మే 28 నుండి 30వ తేది వరకు కలకత్తాలో కార్మిక సంఘాల మహాసభలో సిఐటియు ఆవిష్కరించబడిందని తెలిపారు. ఐక్యత పోరాట నినాదాలతో ఏర్పడిందని, ఆనాటి నుండి సిఐటియు నాయకత్వం సాధించుతూ కార్మిక సంఘాల మధ్య ఐక్యతను సాధిస్తూ పోరాటాలు నిర్వహిస్తూ ఉందని తెలిపారు. 1974లో 22 రోజులు పాటు జరిగిన రైల్వే సమ్మెలో 101 సంఘాల ఐక్యతతో జరిగిందని పేర్కొన్నారు. ఆ నేపథ్యంలోనే సిఐటియు కేంద్ర కార్మిక సంఘాలను కలుపుకొని కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ వస్తూ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి శివకుమార్, పామంజి మణి, బివి రమణయ్య, ఎస్. సురేష్, పుట్ట

పిల్లలను పనిలో పెట్టుకుంటే క్రిమినల్ కేసులు

- జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య

బాల కార్మికుల నిర్మూలన జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ

చిత్తూరు, మే 30 ప్రభాతవార్త: 14 సంవత్సరాలలోపు పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే వారిపై క్రిమినేల్ కేసులతో పాటు జరిమానా విధించి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య అన్నారు. డిఆర్ఓ ఛాంబర్‌లో గురువారం డిఆర్ఓ బి.పుల్లయ్య అధ్యక్షతన జిల్లా కార్మికశాఖ సహాయ కమీషనర్ ఓంకార్‌రావు ఆధ్వర్యంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం బాల కార్మికుల నిర్మూలనపై జూన్ 1 నుండి 30వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌పై జరిగింది. ఈ సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మికులు అనేది లేకుండా నిర్మూలించడానికి జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని 14 సంవత్సరాలలోపు పిల్లలు అందరు బడిలో వుండాలన్నారు. జిల్లాలో జూన్ 1 నుండి 30వ తేదీ వరకు బాల కార్మికుల నిర్మూలనపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైనా బాలలు పని చేస్తుంటే ఈ కార్యక్రమం ద్వారా వారికి విముక్తి ప్రసాదించాలన్నారు. బాలలను పనిలో పంపించడం నేరం అవుతుందని, బాలలను బడికి పంపాలని, ప్రభుత్వాలు పిల్లల చదువు కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయంపై తల్లిదండ్రులకు అవగాహన కల్గించాలన్నారు. ఎక్కడైనా బాలలు పనిలో వుంటే వారిని గుర్తించి బడిలో చేర్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తుంటే 1098 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. మండల స్థాయిలో తహసిల్దారు, ఎంపిడిఓ, ఎంఇఓ, ఐసిటిఎస్, పోలీస్, మెడికల్ శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి మండల స్థాయిలో బాల కార్మిక నిర్మూలనపై క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సహాయ కార్మిక అధికారులు జగదీష్‌బాబు, మధుబాబు, దిశా పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగశైలజ, చైల్డ్ హెల్ప్‌లైన్ కో-అర్డినేటర్ నాగమణి, డిప్యుటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటప్రసాద్, పిల్లల సంరక్షణ అధికారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిఎస్ఎస్ పనులు వేగవంతం చేయండి

రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశం

తిరుపతి హెల్త్, మే 30 ప్రభాతవార్త : ఎపిఎస్పీడీసిఎల్ పరిధిలో విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ అధికారులను రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశించారు.తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం రాష్ట్ర ఇందన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఏపీఎస్పీడీసిఎల్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్‌డిఎస్ఎస్ పథకంలో భాగంగా పీడర్లను వేరు చేయడం, అధిక లోడ్ ఫీడర్లను తగ్గించేందుకు అదనపు లైన్లను ఏర్పాటు చేయడం, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తదితర పనులపై సమీక్షించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్తును సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ ప్రాజెక్టు కే. శివప్రసాద్ రెడ్డి, డైరెక్టర్ (ఫైనాన్స్) (ఎఫ్ఎసి) వై. లక్ష్మీనరసయ్య, ఫైనాన్స్ కన్సల్టెంట్ విఎన్ బాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు డి. వరకుమార్, కె. అయూబ్ ఖాన్, డివి చలపతి, కె. గురవయ్య, జె. రమణాదేవి, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, పిహెచ్ జానకిరామ్, కె. ఆదిశేషయ్య, ఓఎస్డి ఎన్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఎండలో మాడ్చవద్దు.. ఉసురు తీయొద్దు

- ఇంటికే పింఛన్ ఇవ్వాలని వృద్ధులు వేడుకోలు

కోట, మే 30 ప్రభాతవార్త : సామాజిక పింఛన్ మొత్తాన్ని బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ నిర్ణయం వారిని మరింత ఇబ్బంది పెట్టేలా ఉంది. లబ్ధిదారులు వ్యయప్రయాసలకోర్చి రెండు మూడు కిలోమీటర్లు దూరంలో ఉన్న బ్యాంకులకు వెళ్లి డబ్బులు డ్రా చేసుకోవాల్సిన పరిస్థితిని కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడుగుతీసి అడుగు వేయలేని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల్లో ఎంతమంది బ్యాంకులకు వెళ్లి పింఛన్ డబ్బులు తీసుకోగలరని వారు ప్రశ్నిస్తున్నారు. వాలంటీర్లను ఇంటింటికి పంపకూడదని చెప్పిందే తప్ప సచివాలయ ఉద్యోగులను కాదు. జూన్ 1న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్ము పంపిణీ చేయడానికి సరిపడా సిబ్బంది ఉన్నా వినియోగించుకోకుండా సిబ్బంది లేరని కుంటిసాకులు చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. ఆపై ఆధార్ లింక్ అయిన బ్యాంకు ఖాతాకే జమ చేస్తామంటున్నారు. ఆ వృద్ధుల్లో ఎందరికి ఆధార్ బ్యాంకు ఖాతాలో అనుసంధానమై ఉంటుందో అధికారులు ఆలోచించాలి. వృద్ధులకు పింఛన్ సొమ్ములే ఆధారం. ఇన్నాళ్లు వారి ఖాతాల్లో ఎలాంటి సొమ్ము జమ చేయలేదు. ఏటీఎం కార్డులు లేని వారు చాలామందే ఉన్నారు. ఇలాంటి వారు నేరుగా బ్యాంకుకు వెళ్లాలి. విత్‌డ్రా ఫారం నింపి తీసుకోవాలి. దాన్ని రాయించుకోవడానికి ఇతరులపై ఆధారపడాలి. లైనులో నిలబడి సంతకం చేసి డబ్బులు తీసుకోవాలి. బ్యాంకులు దూరంగా ఉన్న వారికి ఇబ్బందులు తప్పేలా లేవు. అత్యవసరమైతే అంగన్‌వాడీలు, మెప్మా ఉద్యోగుల సహకారం తీసుకోవచ్చు. ఒకటీ రెండురోజుల్లో లబ్ధిదారుల ఇళ్లకే పింఛన్లు పంపిణీ చేసే అవకాశం ఉన్నా ఎంతసేపటికీ సిబ్బంది లేరన్న సాకు చూపి లబ్ధిదారులను ఇబ్బందులు పెట్టి అంతిమంగా విపక్షాలను తిట్టించడమే పాలకుల ఉద్దేశంగా మారింది.

శ్రీచెంగాళమ్మ సన్నిధిలో జిల్లా అదనపు జడ్జి

సూళ్లూరుపేట, మే 30 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవిని నెల్లూరు జిల్లా అదనపు జడ్జి ఎన్.సరస్వతి గురువారం దర్శించుకున్నారు. ప్రత్యేక జడ్జి, ట్రయల్ ఆఫ్ అఫెన్సెస్ అండర్ ఎస్సీ, ఎస్టీ కేసులను పరిష్కరించే సెషన్ జడ్జిగా ఉన్న ఆమెకు దేవస్థానం కమిషనర్ డబ్బుగుంట వెంకటేశ్వర్లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలతో తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

కేంద్రహోంశాఖ మంత్రికి కోలా ఘనస్వాగతం

శ్రీకాళహస్తి, మే 30 ప్రభాతవార్త : దేశంలో సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమాలను దిగ్విజయంగా ముగించుకుని తిరుమల శ్రీవారి దర్శనానికి కుటుంబసమేతంగా తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంకు చేరుకున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ శ్రీకాళహస్తి కలంకారి వస్త్రంతో సత్కరించి స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో అసెంబ్లీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, ఓబిసి రాష్ట్ర మోర్చా సభ్యులు ఎస్వీరమణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటిగోపాల్,, కూనాటి నాగరాజు, వేడాం.కృష్ణయ్య, జీపాలెం తేజోవతి, కుప్పా ప్రసాద్, జివి. అమరనాథ్, పుణ్యండిల్లీకుమార్, ప్రధాన కార్యదర్శులు పూజారి ప్రేమ్‌కుమార్‌రెడ్డి, కోనేటి అయ్యప్ప, సుబ్రమణ్యంరాజు, ముప్పాలకుమార్‌నాయుడు, పోలిసత్య, కందాటి మునిరాజ, వెంకటేష్‌రెడ్డి, గురవయ్య, వెంకటేష్‌రాయల్, తానికొండ్ల భరత్‌నాయుడు, టి.చెంగల్రాయరెడ్డి, కె.మునిశేఖర్‌రెడ్డి, కండ్రిగ యతీంద్రరెడ్డి, మునివేలు, కార్తీక్‌రెడ్డి, శివారెడ్డి, రాజనాల, తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాకు స్వాగతం పలికిన వాకాటి

సూళ్లూరుపేట, మే 30 ప్రభాతవార్త : కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనార్థం గురువారం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేశారు. ఈ నేపథ్యంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిత్‌షాకు ఆయన సూళ్లూరు పేట ప్రాంత అభివృద్ధికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న సూళ్లూరుపేట ప్రాంత సమస్యలన్నింటినీ కేంద్రప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామని అమిత్‌షా వాకాటికి హామీ ఇచ్చారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిళ్లు దగ్ధం

చిల్లకూరు, మే 30 ప్రభాతవార్త : చిల్లకూరు మండలంలోని తిప్పగుంటపాలెం దళితవాడలో గాయం నాగరాజు పూరిళ్ళు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. గాయం నాగరాజు బీరువాలో దాచుకున్న లక్ష, యాభై వేల రూపాయిలతో పాటు ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం కాలి బూడిదయింది. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మండలను వ్యాపించకుండా అదుపుచేశారు. ప్రభుత్వం తనకు సాయం అందించాలని బాధితుడు నాగరాజు కోరారు.

పోలీసుశాఖలో..అంకితభావ సేవలు ఆదర్శనీయం

-ఏఎస్ఐ విజయకుమార్‌రాజుకు ఆత్మీయ సన్మానం

తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి: పోలీసుశాఖలో నిజాయితీ, అంకితభావ సేవలందించి పదవీవిరమణ చేసిన జె.విజయకుమార్‌రాజు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని తిరుమల సిఐలు విజయకుమార్, ఎ.సత్యనారాయణ తెలిపారు. 40సంవత్సరాల పాటు పోలీసుశాఖలో పలు పోలీసుస్టేషన్‌లలో ఆయన సేవలు, పనితీరు, ప్రజలతో మమేకమై పనిచేసిన విధానాన్ని కొనియాడారు. పదవీవిరమణ పొందిన విజయకుమార్‌రాజును పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించి మెమొంటలతో సత్కరించారు. ఆయన జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

ద్రవిడ వర్సిటీలో పరిశోధన ప్రాజెక్ట్‌పై ఎపిఎస్‌సిహెచ్ఇ ఆర్థికసాయం

కుప్పం, మే 30 ప్రభాతవార్త : ద్రవిడ వర్సిటీలో సహకార పరిశోధన ప్రాజెక్టు కోసం ఎపిస్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారు 8.78లక్షల మేర ఆర్థికసాయం ప్రకటించినట్లు విద్యావిభాగం సహాయ ప్రొఫెసర్ డా॥ మెర్సీ జ్యోతి తెలిపారు. తిరుపతి క్లస్టర్ ఇనిస్టిట్యూషన్స్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డు తిరుపతి క్లస్టర్ పరిధిలోని సంస్థలు చేపట్టే కార్యకలాపాల ఆధారంగా ఆహార సాంకేతికత, జీవ వైవిధ్యం, వ్యర్థాల నిర్వహణపై మూడు ప్రాధాన్యతలు గుర్తించిందన్నారు. క్లస్టర్ సబ్ కమిటీ సంస్థగా ద్రవిడ వర్సిటీ ఎస్‌పిఎంవివి,ఐఐటి,ఐఐఎస్ఇఆర్ మరియు ద్రవిడ వర్సిటీ కుప్పం యొక్క క్యాంపస్ బయో డైవర్సిటీ రిజిస్టర్ల సృష్టి, జీవ వైవిధ్య పరిరక్షణను రూపొందించిందన్నారు. ఐఐఎస్ఇఆర్ సిఫార్సు మేరకు 24 నెలల్లో ప్రాజెక్టు పూర్తికి ఎపిఎస్‌సిహెచ్ఇ 8.78లక్షలు మంజూరు చేసిందన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిశోధకులను విసి ఆచార్య మధుజ్యోతి, రెక్టార్ ఆచార్య అనురాధ, రిజిస్ట్రార్ వేణుగోపాల్‌రెడ్డి, సహాయ ప్రొఫెసర్లు డా॥ మెర్సీ జ్యోతి, డా॥ రాజేశ్వరరెడ్డిలు అభినందించారు.

కలుషితమవుతున్న తాగునీరు

-పట్టించుకోని పురపాలక అధికారులు

వెంకటగిరి, మే 30 ప్రభాతవార్త: వెంకటగిరి మున్సిపాలిటిలోని ఎన్‌టిఆర్ కాలనీ, బంగారుపేట దళితవాడ మరియు ఉపాధ్యాయనగర్‌లో తాగునీటి కుళాయి ఉండే చోట డ్రైనేజి నీరు వదలడంతో కుళాయి నీరులో మురికినీరు కలవడంతో తాగునీరు కలుషితమైనట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా గేట్‌వాల్‌లో మురికి నీరు చేరి పురుగులు పట్టడంతో కుళాయిలల్లో సైతం అదే నీరు వస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వాపోతున్నారు. వెంకటగిరి మున్సిపాలిటి అయిన తాగునీటి సమస్య తీరకపోవడంతో దారుణం అని మహిళలు వాపోతున్నారు. అంతే కాకుండా డ్రైనేజి కాలువ అనుకోని కుళాయిలు ఏర్పాటు చేయడంతో తాగునీరు కలుషిత నీరుగా కాలనీలో పలువురు అనారోగ్యానికి గురవుతున్నట్లు వాపోతున్నారు. ఇప్పటికైన సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే సందేశాలు పెడ్తే అడ్మిన్‌దే బాధ్యత

- ఎస్పీ మణికంఠ చందోలు

చిత్తూరు, మే 30 ప్రభాతవార్త: ఎగ్జిట్ పోల్స్ ప్రచురించిన అనంతరం సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్‌లు బాధ్యత వహించాల్సివుంటుందని ఎస్పీ మణికంఠ చందోలు పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్, ఓట్ల లెక్కింపుకు సమయం దగ్గరపడుతుండటంతో ఎస్పీ మణికంఠ చందోలు గురువారం సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని హెచ్చరిస్తూ ఓ ప్రకటన జారీ చేశారు. ప్రతి గ్రూప్ అడ్మిన్ సరైన సందేశాలు మాత్రమే పంచే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రూప్ అడ్మిన్ వారి గ్రూప్‌లో నిబంధనలను కచ్చితంగా పాటించేలా చూసుకోవాలన్నారు. వివాదాస్పన విషయూలు, తప్పుదారి పట్టించే సమాచారం షేర్ చేసిన వారిని గ్రూప్ నుండి అడ్మిన్‌లు సత్వరం తొలగించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అసత్య ప్రచారాలు, విద్వేషాలను ప్రోత్సహించే పోస్టులు సృష్టించడం చట్టవిరుద్ధమన్నారు. సోషల్ మీడియా వేదికలను ప్రతి ఒక్కరు సమాజ సేవకు ఉపయోగించుకోవాలని అలా కాకుండా అవాస్తలు షేర్ చేసి విద్వేషాలను రెచ్చగొట్టకూడదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెడితే దీనికి అడ్మిన్‌లు పూర్తి బాధ్యత వహించాల్సివుంటుందని, అలాంటి వారిఎపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

తూకాల్లో మోసం చేస్తే చర్యలు

లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్స్పెక్టర్ భరత్ కుమార్

గూడూరు, మే 30 ప్రభాతవార్త : తూకం, కొలతల్లో మోసాలు జరిగితే శాఖాపరంగా వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్స్పెక్టర్ భరత్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని రైతు బజార్లో లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు రైతులకు, వినియోగ దారులకు అవగాహన కల్పించారు. రైతు బజార్‌లో వ్యాపారాలు చేస్తున్న దుకాణాలను పరిశీలించి వారు వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ కాటాలు, తూకం రాళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎలక్ట్రానిక్ కాటాలను తూనికలు, కొలతల విభాగం అధికారులకు చూపి రెన్యువల్ చేసుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి వ్యాపారస్తులు వినియోగించే తూకం రాళ్ళను అధికారులకు చూపి వారి పరిశీలన అనంతరం ఆమోదం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వ్యాపారస్తులు వినియోగదారులకు సరైన తూకం, కొలతలతో వస్తువులు విక్రయించాలని లేనిపక్షంలో శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

గూడూరు, మే 30 ప్రభాతవార్త : ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో టిడ్కో గృహాల వద్ద పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. స్థానిక ప్రజల చేత అవగాహన కల్పించే దిశగా ప్రతిజ్ఞ చేయించి మేమున్నాం అంటూ పోలీస్ శాఖ తరపున భరోసా కల్పించారు. ఈ సందర్భంగా గూడూరు రూరల్ సిఐ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి ఆద్వర్యంలో సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రాంతాల్లో గూడూరు పోలీస్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేపడుతోందని, టిడ్కో గృహాల వద్ద తనిఖీల్లో 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని వాటి ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయన వెంట ఒకటవ రెండవ పట్టణ సిఐలు పాపారావు, రవికిరణ్, ఎస్ఐలు మనోజ్ కుమార్, సుదీర్ కుమార్, శ్రీహరిబాబు, పలువురు పోలీసు సిబ్బంది ఉన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

పాకాల, మే 30 ప్రభాతవార్త : రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి పాకాల మండలంలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి రైల్వే పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. పాకాల - చిత్తూరు రైల్వే మార్గంలో పాకాల రైల్వే స్టేషన్ సమీపంలోని ఊట్ల వారి పల్లె చెరువు మలుపు వద్ద బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి ట్రాక్ దాటుతుండగా రైలు వేగంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు చామన చాయ రంగు కలిగి 5.8 అడుగుల ఎత్తు ఉన్నాడన్నారు. మృతుడి వయసు 30 - 35 సంవత్సరంల మధ్య ఉంటుందని అతను నలుపు రంగు డ్రాయర్, బిస్కెట్, బ్లాక్ కలర్ టీ షర్టు ధరించి ఉన్నాడన్నారు. ఈ సంఘటనపై రైల్వే ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు తమను సంప్రదించాలని రైల్వే పోలీసులు తెలిపారు.

దార్శనికుడు...కార్యనిర్వాహకుడు చంద్రబాబు

-పుస్తకావిష్కరణ సభలో వక్తలు

తిరుపతి,మే 30ప్రభాతవార్త: సీనియర్ రాజకీయనేత,అనుభవశాలి మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికుడు,కార్యనిర్వాహకుడు ,సామాజిక చైతన్యవేత్తఅని వక్తలు కొనియాడారు. చంద్రబాబు అనంత ఆలోచనలు రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని అన్నారు. "చంద్రబాబు అనంత భావ జాలికుడు "పుస్తక ఆవిష్కరణ సభ గురవారం ఉదయం ఓ హోటల్‌లో జరిగింది. రాష్ట్ర రేరా మాజీ అధ్యక్షుడు డాక్టర్ వెలమాటి రామ్‌నాథ్, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్‌రెడ్డి, రాష్ట్రపార్టీ నాయకులు సూరా సుధాకర్‌రెడ్డి, గ్రంథ రచయిత శాఖమూరు శ్రీనివాస్ ప్రసాద్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహయాదవ్, జెసిఐ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్‌బి హర్షవర్దన్‌రెడ్డి పాల్గొని చంద్రబాబు రాజకీయ జీవితం గురించి వివరించారు. ప్రతి పనిలోనూ విస్తృత ప్రజాప్రయోజనాలు దాగి ఉంటాయని కొనియాడారు.

కాణిపాకం ఆలయానికి 1.56 కోట్లు ఆదాయం

కాణిపాకం, మే 30 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు హుండీ లెక్కింపు ద్వారా 1.56 కోట్లు రూపాయలు ఆదాయంగా వచ్చింది. గురువారం స్థానిక ఆస్థాన మండపంలో ఆలయ ఈఓ వెంకటేశు ఆధ్వర్యంలో ఆలయ హుండీలను లెక్కించారు. ఈసందర్భంగా 20 రోజులకు గాను హుండీల ద్వారా 1,56,85,501 రూపాయలు ఆదాయంగా లభించింది. అలాగే 400 గ్రాముల బంగారు, 1,855 గ్రాముల గ్రాముల వెండి ఆదాయంగా వచ్చింది. అలాగే గోసంరక్షణ హుండీ ద్వారా 12,036 రూపాయలు ఆదాయంగా వచ్చింది. నిత్యాన్నదాన హుండీ ద్వారా 22,550 రూపాయలు ఆదాయంగా లబించింది. దీనితో పాటు 352 అమెరికా డాలర్లు, 35 యూఏఈ దినార్స్, 10 మలేసియా రింగిట్స్, 10 కువైట్ దినార్స్ ఆదాయంగా వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమ ంలో ఏఈఓలు రవీంద్రబాబు,విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, మల్లిఖార్జున, కాణిపాకం యూనియన్ బ్యాంకు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్స్‌పై విచారణ నిష్పక్షపాతంగా జరిగేనా!

-ఫీల్డ్‌కు వెళ్ళకుండానే ఉత్తుత్తునే విచారణ

తిరుపతిరూరల్, మే 30 ప్రభాతవార్త: ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్స్ అవకతవకలపై డ్వామా పిడి విచారణకు ఆదేశించిన విషయం తెల్సిందే. ఉపాధిహామీ పథకంలో అవనీతి ఆరోఫణల అభియోగాలు ఎదుర్కొంటున్న ఫీల్డ్ అసిస్టెంట్స్‌పై విచారణకు రంగం సిద్ధమైన విషయం తెల్సిందే. అవినీతి అభియోగాలు ఎదుర్కొంటున్న ఫీల్డ్ అసిస్టెంట్లపై ఈనెల 29 నుండి 31వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణకు అధికారులు ఆదేశాలు జారీ చేసారు. ఉపాధి హామీ పనులలో అవకతవకలకు పాల్పడిన ఏడుగురు ఫీల్డ్ అసిస్టెంట్స్ కుంట్రపాకం, తనపల్లి, కొత్తూరు, తిరుచానూరు, రామానుజపల్లి, మల్లంగుంట, దుర్గసముద్రం అసిస్టెంట్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెల్సిందే. దుర్గసముద్రంలో 17 మస్టర్స్ బోగస్‌గా గుర్తించి షోకాజ్ నోటీస్ జారీ చేయగా, మల్లంగుంట, పాతకాల్వ ఫీల్డ్ అసిస్టెంట్స్ ఒకే ఫోటోను అప్లోడ్ చేయడం, రామానుజపల్లిలో సెల్‌ఫోన్‌తో తీసిన ఫోటోను అప్లోడ్ చేసి పేమెంట్ తీసుకోవడం, కొత్తూరు కూలీలు పనిచేసే ఎన్ఎంపెంఎస్ ఫోటోను రాత్రి 10గంటలకు అప్లోడ్ చేయడం, కుంట్రపాకం, తనపల్లి ఫీల్డ్ అసిస్టెంట్స్ ఒకే ఫోటోను ఎప్రిల్ 1 నుండి మే 2వ తేదీ వరకు అప్లోడ్ చేసి, రెండు వర్కుల ఐడిలకు పేమెంట్ తీసుకోవడం, తిరుచానూరు 7మస్టర్లు బోగస్‌గా నిర్ధారణ కావడంతో పి.డి. ఆయా ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెల్సిందే. ఫీల్డ్ అసిస్టెంట్స్ అవినీతి అభియోగాలపై విచారణ చేపట్టే అధికారులు ముఖ్యంగా ఫీల్డ్ అసిస్టెంట్స్ మాట్లాకుండా విచారణ చేపట్టాలి. మస్టర్స్ కూలీల లిస్టును చేతబూని ఇంటింటికి వెళ్ళి విచారణ చేపట్టాలి. కూలీలను ఒకే చోట కాకుండా విడివిడి విచారణ చేయాలి. విచారణ అధికారులు కూలీలు పనిచేసే చోటకు వెళ్ళకుండానే విచారణ చేసారంటే ఆ విచారణ ఎలాంటిదో అర్థమైతుంది. కూలీలను ఒకే చోట కూర్చోబెట్టి విచారణ చేసారంటే ఆ విచారణ ఎలాంటిదో అర్థమైతుంది. నిష్పక్షపాతంగా విచారణ చేయాల్సిన అధికారులు...తూ తూ మంత్రంగా విచారణ చేస్తున్నారనే ఆరోఫణలు వినిపిస్తున్నాయి. విచారణ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ లేకుండానే ఎలాంటి నివేదిక అందిస్తారో వేచి చూడాలి.